www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 23 సెప్టెంబర్ 2023 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

జిపిఎస్ అమలుపై వెల్లువెత్తిన నిరసన

భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల ఆందోళన

బద్వేలు : నిరసన వ్యక్తం చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి - బద్వేలు

ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన జిపిఎస్ అమలుపై అన్నమయ్య, కడప జిల్లాల్లో నిరసనలు వెలువెత్తాయి. ఉపాధ్యాయులు పాఠశాల భోజన విరామ సమయంలో జిపిఎస్‌పై తమ వ్యతిరేకతను వ్యక్త పరుస్తూ ఆందోళన చేపట్టారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) విధానాన్ని అమలు చేసేందుకు మంత్రిమండలి తీర్మానం చేయడం వంచనకు పరాకాష్ట అని ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ చట్టం చేసేందుకు మంత్రిమండలి ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయ 2లో

కొండలు పిండి చేసినా..

కడుపు నిండదాయే!

వడ్డెరల జీవితాలు మారేదెన్నడో...?
కనీస వసతులూ దూరం
సంక్షేమ పథకాలూ కరువు
ఆందోళనలో వడ్డెర కార్మికులు

ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లాలో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ చూసినా కొండలు, బండలే దర్శనమిస్తాయి. వీటిపై ఆధారపడి వడ్డెర కార్మికులు జీవనం సాగిస్తున్నాయి. సుమారు 10 వేల మంది కొండలు, బండలు చేసి బతుకు బండి లాగిస్తున్నారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రం కావడంతో చుట్టుపక్కల కొండలన్నీ నేడు కరిగిపోతున్నాయి. ఫలితంగా వడ్డెరలకు చేతిలో పని లేకుండా పోయింది. కూలీలు కొండ అంత కష్టం చేస్తే గోరంత కూలి వస్తోందని పేర్కొన్నారు. దళారులు ఇష్టారాజ్యంగా దోచుకు తింటున్నారు. జిల్లా వాసులే కాకుండా కర్ణాటక, కుప్పం ప్రాంతాలకు చెందినవారు కూలీలు కూడా ఇక్కడికి వచ్చి బండరాళ్లు, కంకర పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పొట్టకూటి కోసం బతుకు బండిని ఎండనక, వాననక రాళ్లను పగలకొడుతూ వారిచ్చే అరకొర కూలితో కాలం గడుపుతున్నారు. రాళ్ల పగలగొట్టిన ప్రాంతంలో కొండలన్నీ సదాటి అయిపోయిన తర్వాత అక్కడ ఉన్నటువంటి స్థలాన్ని కొందరు మట్టి, పోసి చదును చేసి పొలాలుగా, ఇండ్ల స్థలాలుగా మార్చుకుంటూ కుంటున్నారు. రాయచోటి జిల్లా కావడంతో ఇంటి స్థలాలకు గిరాకీ పెరిగింది. కానీ కూలీలకు మాత్రం ఒక బండరాయికి రూ. 7, 8 రూపాయలు, కూసాలకు రూ.200 మాత్రమే ఇస్తున్నారని రోజంతా కష్టపడితే రూ. 500 నుంచి వెయ్యి వరకు వస్తుందని, 2లో

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : రాజేశ్వరి 4లో బైక్ జాతాను జయప్రదం చేయండి : యుటిఎఫ్

కడప : సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర

రాయచోటి : మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా

27న కలెక్టరేట్ల వద్ద నిరసన

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

విద్యుత్ ఛార్జీల పెంపుదలను, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని నిరసిస్తూ ఈ నెల 27న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహి స్తున్నట్లు వామపక్ష పార్టీలు పిలుపు నిచ్చాయి. శుక్రవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాల యంలో నిర్వహించిన వామపక్ష పార్టీల ఉమ్మడి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు యం.విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు మూతపడుతున్నాయన్నారు. ప్రభుత్వం విధిస్తున్న కోతలతో ప్రజలపై మోయలేని భారం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు పెద్ద కుంభ కోణమని, వాటిని బిగించడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సోలార్ ఎనర్జీ, హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో భూములు లాగేసుకుంటూ రైతులను భూమిలేని వారిని చేస్తున్నారని, ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. జగన్ ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలన్నీ ఫెయిల్యూరని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడుసార్లు ఛార్జీలు పెంచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టబోమని కేంద్ర ప్రభుత్వానికి తెగేసి చెబితే జగన్ ప్రభుత్వం ప్రధాన మంత్రి మోడీ చెప్పినట్లు చెస్తున్నారన్నారు. చండీగఢ్ ప్రభుత్వం ఒక్కో స్మార్ట్ మీటర్ రూ.7,500 కొంటే జగన్ ప్రభుత్వం మాత్రం ఒక్కొక్కటీ రూ.32 వేలకు కొనుగోలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక నల్లచట్టాలను రైతు సంఘాలు పోరాడి తిప్పి కొట్టాయని అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యుత్‌పై రాష్ట్రంతో సంబంధం లేకుండా కేంద్రం చట్టాలు చేస్తోందని, ఇది న్యాయసమ్మతం కాదని తెలిపారు. అదానీ కంపెనీ సంపదలను పెంచేందుకే మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని 2లో

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం

“ ప్రతి అక్షరం - ప్రజల పక్షం” అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు మా హార్ధిక శుభాకాంక్షలు.

షేక్ బాబ్‌జాన్
లక్కిరెడ్డిపల్లి

www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 23 సెప్టెంబర్ 2023 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

జిపిఎస్ అమలుపై వెల్లువెత్తిన నిరసన

భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల ఆందోళన

బద్వేలు : నిరసన వ్యక్తం చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి - బద్వేలు

ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన జిపిఎస్ అమలుపై అన్నమయ్య, కడప జిల్లాల్లో నిరసనలు వెలువెత్తాయి. ఉపాధ్యాయులు పాఠశాల భోజన విరామ సమయంలో జిపిఎస్‌పై తమ వ్యతిరేకతను వ్యక్త పరుస్తూ ఆందోళన చేపట్టారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) విధానాన్ని అమలు చేసేందుకు మంత్రిమండలి తీర్మానం చేయడం వంచనకు పరాకాష్ట అని ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ చట్టం చేసేందుకు మంత్రిమండలి ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయ 2లో

కొండలు పిండి చేసినా..

కడుపు నిండదాయే!

వడ్డెరల జీవితాలు మారెదెన్నడో.?
కనీస వసతులూ దూరం
సంక్షేమ పథకాలూ కరువు
ఆందోళనలో వడ్డెర కార్మికులు

ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లాలో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ చూసినా కొండలు, బండలే దర్శనమిస్తాయి. వీటిపై ఆధారపడి వడ్డెర కార్మికులు జీవనం సాగిస్తున్నాయి. సుమారు 10 వేల మంది కొండలు, బండలు చేసి బతుకు బండి లాగిస్తున్నారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రం కావడంతో చుట్టుపక్కల కొండలన్నీ నేడు కరిగిపోతున్నాయి. ఫలితంగా వడ్డెరలకు చేతిలో పని లేకుండా పోయింది. కూలీలు కొండ అంత కష్టం చేస్తే గోరంత కూలి వస్తోందని పేర్కొన్నారు. దళారులు ఇష్టారాజ్యంగా దోచుకు తింటున్నారు. జిల్లా వాసులే కాకుండా కర్ణాటక, కుప్పం ప్రాంతాలకు చెందినవారు కూలీలు కూడా ఇక్కడికి వచ్చి బండరాళ్లు, కంకర పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పొట్టకూటి కోసం బతుకు బండిని ఎండనక, వాననక రాళ్లను పగలకొడుతూ వారిచ్చే అరకొర కూలితో కాలం గడుపుతున్నారు. రాళ్ల పగలగొట్టిన ప్రాంతంలో కొండలన్నీ సదాటి అయిపోయిన తర్వాత అక్కడ ఉన్నటువంటి స్థలాన్ని కొందరు మట్టి, పోసి చదును చేసి పొలాలుగా, ఇండ్ల స్థలాలుగా మార్చుకుంటూ కుంటున్నారు. రాయచోటి జిల్లా కావడంతో ఇంటి స్థలాలకు గిరాకీ పెరిగింది. కానీ కూలీలకు మాత్రం ఒక బండరాయికి రూ. 7, 8 రూపాయలు, కూసాలకు రూ.200 మాత్రమే ఇస్తున్నారని రోజంతా కష్టపడితే రూ. 500 నుంచి వెయ్యి వరకు వస్తుందని, 2లో

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : రాజేశ్వరి

4లో

బైక్ జాతాను జయప్రదం చేయండి : యుటిఎఫ్

కడప : సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర

రాయచోటి : మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా

27న కలెక్టరేట్ల వద్ద నిరసన

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

విద్యుత్ ఛార్జీల పెంపుదలను, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని నిరసిస్తూ ఈ నెల 27న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహి స్తున్నట్లు వామపక్ష పార్టీలు పిలుపు నిచ్చాయి. శుక్రవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాల యంలో నిర్వహించిన వామపక్ష పార్టీల ఉమ్మడి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు యం.విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు మూతపడుతున్నాయన్నారు. ప్రభుత్వం విధిస్తున్న కోతలతో ప్రజలపై మోయలేని భారం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు పెద్ద కుంభ కోణమని, వాటిని బిగించడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సోలార్ ఎనర్జీ, హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో భూములు లాగేసుకుంటూ రైతులను భూమిలేని వారిని చేస్తున్నారని, ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. జగన్ ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలన్నీ ఫెయిల్యూరని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడుసార్లు ఛార్జీలు పెంచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టబోమని కేంద్ర ప్రభుత్వానికి తెగేసి చెబితే జగన్ ప్రభుత్వం ప్రధాన మంత్రి మోడీ చెప్పినట్లు చెస్తున్నారన్నారు. చండీగఢ్ ప్రభుత్వం ఒక్కో స్మార్ట్ మీటర్ రూ.7,500 కొంటే జగన్ ప్రభుత్వం మాత్రం ఒక్కొక్కటీ రూ.32 వేలకు కొనుగోలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక నల్లచట్టాలను రైతు సంఘాలు పోరాడి తిప్పి కొట్టాయని అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యుత్‌పై రాష్ట్రంతో సంబంధం లేకుండా కేంద్రం చట్టాలు చేస్తోందని, ఇది న్యాయసమ్మతం కాదని తెలిపారు. అదానీ కంపెనీ సంపదలను పెంచేందుకే మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని 2లో

కొండలు పిండి చేసినా..!

(మొదటి పేజీ తరువాయి) రాళ్లు కొట్టి నడుములు, చేతులు నొప్పులతో అల్లాడుతున్నామని కార్మికులు వాపోతున్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో రోజంతా పనిచేయాలంటే బండలు వేడెక్కడంతో చేతులకు బొబ్బలెక్కుతున్నాయని, చిన్న గాయాలు కూడా అవుతున్నాయా అని కార్మికులు వాపోతున్నారు. నెలలో 10, 15 రోజులు మాత్రమే పనులుంటాయని మిగిలిన ఖాళీగా ఉండాల్సి ఉంటుందని చెబుతున్నారు. పనికి వెళ్తేనే తమ కుటుంబం పూట గడుస్తుందని కార్మికులు తెలుపుతున్నారు. కానీ కొంతమంది బండలను, కొండలను ఆక్రమించుకొని కూలీలను పెట్టుకొని రాళ్లను కొట్టిస్తున్నారు. ఎనిమిది కిలోమీటర్లు వరకైతే ఒక ట్రాక్టర్ రాయికి రూ.5 ఆపైన దూరం పెరిగితే రూ.6 పైగా రాళ్లను, కూసాలు రూ.600,కంకర రాళ్లు ట్రాక్టర్ రూ.10 వేలకు విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహ రిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం వడ్డెర కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి

రాయి కొట్టే స్థలంలో వడ్డెర కార్మికులకు షెడ్లు, తాగునీరు వంటి సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలి. రాళ్లు కంకర కుట్టడం వల్ల కీళ్లు, నడుము నొప్పులొస్తున్నాయి. ఏ రోజు పనికి వెళ్తే ఆ రోజుకి మాత్రమే పూట గడుస్తుంది. రాయి కొట్టడానికి పరికరాలను ప్రభుత్వం సరఫరా చేయాలి.

- పి.వెంకట రమణ,కార్మికుడు,మాధవరం,రాయచోటి.

వడ్డెర కార్మికులను ఆదుకోవాలి

వడ్డెర్లు అనేకం దశాబ్దాలుగా రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నారు. వారి కష్టానికి పతిఫలం లేకుండా పోయింది. అనేక యంత్రాలు వచ్చేవాయి. జీవన ఉపాధి చాలా బరువెక్కింది. అందుకే వడ్డెర కులస్తులకు రావాల్సినటువంటి పనిముట్లు , కంకర మిషన్లు వచ్చి బతుకుల మీద పిడుగు పడ్డాయి. ప్రభుత్వాలు మారుతున్నా పథకాల మటుకు శూన్యం. కార్మికులందరికీ పనిముట్లు ఉచితంగా అందజేసి పెన్షన్, ఇన్సూరెన్స్ కార్డులను మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలి.

- కె. మారుతి శంకర్, ఏపి వడ్డెర విద్యావంతుల వేదిక జిల్లాప్రధాన కార్యదర్శి, రాయచోటి. అన్నమయ్య జిల్లా.

ఎన్నికైన నూతన కమిటీతో నాయకులు

బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

కడప సిటీ : ఇటీవల చట్టసభలలో ఆమోదం పొందిన మహిళ రిజర్వేషన్ బిల్లుపై బిసి సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో ఒబిసిలకు రిజర్వేషన్లు పొందుపరచకపోవడం శోచనీయమని వాపోరు. శుక్రవారం స్థానిక బిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో 52 శాతం పైబడి జీవిస్తున్న బిసిలలో సగభాగం ఓబిసి విభాగ మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి ఒబిసి మహిళలకు వెంటనే రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా జె.నరసింహా, ఉపాధ్యక్షులుగా టి.మల్లికార్జున యాదవ్, బి. అశోక్ కుమార్, ముఖ్య కార్యదర్శిగా పల్లా నరసింహారావు, కార్యదర్శిగా పి.ఆంజనేయులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వి.నారాయణమ్మ టి. జయశ్రీ, జె. జయలక్ష్మి, ఎ. సరోజమ్మ, ధనలక్ష్మి, బత్తల లింగ మూర్తి, జిల్లా అధ్యక్షులు గోవింద నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పి గురుస్వామి, జిల్లా గౌరవాధ్యక్షులు, ఎం. త్రివిక్రమ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బి. నాగేశ్వరరావు ఉద్యోగ సంఘం అధ్యక్షులు సునీల్ జయంత్ జిల్లా యువజన అధ్యక్షులు, సుంకేసుల ఖాదర్ బాషా ముఖ్య సలహా దారు, జిల్లా ఉపాధ్యక్షులు కల్యా సుధాకర్, పస్తం అంజి, ఆర్ల గంగయ్య, ఆర్.మునిరత్నం గౌడ్, కోశాధికారి శ్రీనివాసులు, యువజన నాయకులు ఎం నాగరాజు, పట్టు పోగుల సుబ్బారావు, రాజశేఖర్, బాబయ్య రాముడు పాల్గొన్నారు.

పోషకాల ఆవశ్యకతను తెలుసుకోవాలి

చాపాడు : గర్భిణులు, బలింతలు పోషకాల ఆవశ్యకతను తప్పక తెలుసుకోవాలని చాపాడు సెక్టార్ ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో పోషణ్ మా వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరుధాన్యాలను ఆహారంతో పాటు తీసుకోవడం వల్ల బిడ్డకు అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలను ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు.

వెల్లువెత్తిన నిరసనలు..

(మొదటి పేజీ తరువాయి) సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లతో విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నయవంచనకు పాల్పడుతోందని పేర్కొన్నారు. తాను అధికారంలోకి వస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. మాట తప్పను, మడమ తిప్పను, విశ్వసనీయత కోల్పోతే పదవిలో కొనసాగను అనే ముఖ్యమంత్రి మాటలను ఉద్యోగ, ఉపా ధ్యాయులు నమ్మి, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి సహకరిస్తే , సిపిఎస్ స్థానంలో ఓపిఎస్ విధానాన్ని అమలు చేయకుండా జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఉద్యోగులను నిట్ట నిలువునా దగా చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్‌తో అమలు చేస్తున్న జిపిఎస్ దేశానికి ఎలా ఆదర్శమవుతున్నదో సమాధానం చెప్పాలన్నారు. తమకు పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఘోషిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోకపోవడం తగదన్నారు. పాత పెన్షన్ విధానానికి జిపిఎస్ ప్రత్యామ్నాయం కానే కాదన్నారు. ఒపిఎస్ సాధించేవరకు తమ పోరాటం సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించిన ఈ ప్రభుత్వానికి తగు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభు త్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆక్రందనలను అర్థం చేసుకొని జిపిఎస్ విధానాన్ని అమలు చేసే ఆలోచనను ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ సాధనకై ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు పి.సుబ్రహ్మణ్యం, టి.వెంచలయ్య, ఆర్.వెంకటసుబ్బయ్య, టి.వి.సుబ్బారావు, పి.సుబ్బ రాయుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, వై.రామ్మోహన్ పాల్గొన్నారు. **ఖాజీపేట :** ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపి ఎస్‌టియుఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామా ంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం భోజనం విరామ సమ యంలో జిపిఎస్‌కు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఖాజీపేట ఎస్‌టియుఫ్ మండల అధ్యక్షులు ఎల్. రవి శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలసపాడు :** ఉద్యోగ,ఉపాధ్యాయుల భవిష్యత్‌ను నడిరోడ్డుపాలు చేసేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిపిఎస్‌ను అమలు చేయడం దారుణమని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పి. రమణారెడ్డి పేర్కొన్నారు. ఫ్యాప్టో(ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో చేపట్టిన నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు ఎస్.వి. సత్యనారాయణ, కె.సత్యనారాయణ, కె.శ్రీనివాసులు, ఎస్.కమాల్, ఐ.బ్రహ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామబ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రాయచోటి :** ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని మార్పు చేస్తూ గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని ఆమోదిస్తూ క్యాబినెట్ తీర్మానం చేయడంపై పునరాలోచించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ముందు సిపిఎస్ విధానాన్ని రద్దు రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు జిపిఎస్ విధానాన్ని తేవడం శోచనీ యమని తెలిపారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్యాప్టో నాయకులు జిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు రమణ మూర్తి, రమణయ్య, సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ఉపాధ్యాయులు రమణారెడ్డి, శామీర్ హుస్సేన్, ఆసిఫ్ బాషా, ప్రమీల పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** జిపిఎస్‌ను ఉద్యోగులు, ఉపా ధ్యా యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఉద్యోగులంతా కోరు కునేది పాతపెన్షన్ విధానమే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందిళ్ల సుబ్బరాజుయాదవ్ అన్నారు. స్థానిక వైవిఎస్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం భోజన విరామ సమ యంలో జిల్లా సిపియస్ కన్వీనర్ నరేష్ ఆధ్వర్యంలో జిపిఎస్ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధ్యా యులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రామలక్ష్మి, జిల్లా కార్యదర్శి గంటారామ్మోహన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వినోద్‌కుమార్ లక్ష్మి చౌడయ్య, రాధాలక్ష్మి, నాయకులు రామచంద్ర, ప్రభాకర్, గుర్రయ్య, జోసఫ్, శంకర్, జాకీర్, నిర్మల, లక్ష్మీనారాయణమ్మ, ఆశాజ్యోతి, వెంకటగీత, అరుణ, హరిత పాల్గొన్నారు.

విద్యుత్ భారాలకు..

(మొదటి పేజీ తరువాయి) తెలిపారు. పార్లమెంటులో ప్రవేశపెట్టే విద్యుత్ సంస్కరణల బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రాణాలను పీల్చిపిప్పి చేస్తోందని తెలిపారు. పోరాటాల ద్వారానే వాటిని తిప్పికొట్టాలని అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చించకుండా, కేవలం వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యత ఇస్తూ, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యమాలు చేసుకునే స్వేచ్ఛ కూడా లేదన్నారు. ప్రభుత్వ విధానాల గురించి ఇంటింటి క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. కలెక్టర్ కార్యా లయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం నాయకులు ఎ.రామాంజులు, సి.రవికుమార్, వెంకట్రామయ్య, సిపిఐ జిల్లా నాయకులు రంగారెడ్డి, సుధీర్, ఐఎఫ్‌టియు నాయకులు రమణ పాల్గొన్నారు.

కడప అర్బన్ : విద్యుత్ ఛార్జీ పెంపుదలను, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని నిరసిస్తూ ఈనెల 27న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సార్లు పెంచారన్నారు. విద్యుత్‌ఛార్జీల పెంపుతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిశ్రమలు మూత పడుతున్నాయని విమర్శించారు. వ్యవసాయ పంపుసెట్లకు, ఇళ్లకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు పెద్ద కుంభకోణమని, బిగించడం వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ట్రూ అప్, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం రద్దు చేయాలని, వడ్డీ భారాన్ని వినియోగదారులపై వేసే ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి తిరస్కరించాలని డిమాండ్ చేశారు. బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమ తరహాలో రాష్ట్రంలో ఉద్యమానికి ప్రజలు సమాయత్తం కావాలన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని, ప్రయివేటీకరణను విడనాడాలని, స్మార్ట్ మీటర్లను బిగించొద్దని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి. సుబ్బారెడ్డి, సి. సుబ్రహ్మణ్యం, ఓబయ్య, సిపిఎం నాయకులు బెల్లం మనోహర్, చంద్రారెడ్డి, డి.ఎం.ఓబులేష్ పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలకు స్థలం కేటాయించాలి

జమ్మలమడుగు రూరల్ : మైలవరం మండలంలో ప్రభుత్వ ఐటిఐకి స్థలం కేటాయించే వరకు ఉద్యమం చేస్తామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలి పారు. శుక్రవారం జమ్మలమడుగు లోని మైలవరం ఐటిఐ కళాశాల ఎదుట విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 సంవత్సరంలో ప్రభుత్వ ఐటిఐకి ప్రభుత్వం నుంచి అనుమతులొచ్చినా కళాశాల ర్మాణానికి స్థలం కేటాయించలేదని వాపోయారు. మైలవరం తహ శీల్దార్, ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమన్నారు. స్థలం కేటాయించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

కెవి నిర్వహణ కమిటీ సమావేశం

కడప : నగరంలోని కేంద్రీయ విద్యాలయ యాజమాన్య కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ విజయ్ రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్, విద్యాలయ ప్రవేశాలు, 10, 12వ తరగతుల ఫలితాలు, భవన నిర్వహణ, మరమ్మతులు, విద్యాలయ పురోగతికి చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి తగిన చర్యలకు ఆదేశించారు.

వినాయక ఉత్సవాల్లో అన్నదానం

కడప అర్బన్ : నగరంలోని వైయస్సార్ కాలనీ చిన్న మసీదు మెయిన్ రోడ్ లో ఉన్న ఫ్యామిలీ యూత్ 6వ వినాయక చవితి వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విగ్రహ దాత రవి శంకరయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో కే సురేష్ (సూరి మేస్త్రి), డి. సంతోష్ కుమార్, సన్నీ, డి. సునీల్ కుమార్, బ్రహ్మం, ప్రవీణ్, డి. చంద్రశేఖర్, డి. యశ్వంత్, బి.బాబు ఎస్.జిలాన్, బి.మనోజ్, సూరి, చాను, తరుణ్, భాస్కర్, వేణు, అమ్ములు, సుజాత, శ్యామల, శ్రావణి, సింధు, సుమిత్ర, లక్ష్మీ, కృష్ణవేణి, చంద్రిక, బిందు, రామమోహన్, భరత్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న రవిశంకరయ్య

రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పులివెందులలో ఈనెల 24న నిర్వహించబోయే రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ ఒంటెద్దు రామలింగారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ ఆత్మీయ సమ్మేళనాన్ని పులివెందులలోని ఇస్లాంపురం సమీపంలో ఉన్న ఎస్ఎన్‌బి గార్డెన్‌లో నిర్వహిస్తారన్నారు. రెడ్డి జాతి శ్రేయస్సును ప్రోత్సహించడం, జాతి హక్కులు ప్రయోజనాలను కాపాడుకోవడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చిస్తారన్నారు. రెడ్డి జాతి, పిల్లల అభ్యున్నతికి ఆర్థిక తోడ్పాటు సాధనకై రెడ్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

త్వరలో రాక్షస పాలన అంతమవుతుంది : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో త్వరలోనే రాక్షస పాలన అంతమవుతుందని టిడిపి రాష్ట్ర నాయకుడు సి.ఎం సురేష్ నాయుడు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తాము చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ప్రజల మద్దతు రోజు రోజుకు పెరుగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన బాబును అరెస్టు చేయడంతో అటు రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారని, అంతిమంగా న్యాయమే గెలుస్తుందని అన్నారు. అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి వైసిపి పైశాచిక ఆనందం పొందుతోందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసిపికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అనంతరం తెలుగు యువత కడప జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ నిజాయితీకి సంకెళ్లు వేశారని, మంత్రి రోజా వ్యాఖ్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మహిళలు సభ్య సమాజం తలదించుకునేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన అన్నారు కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.**చాపాడు :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మైదుకూరులో పది రోజులుగా నిర్వహిస్తున్న నిరాహార దీక్షల్లో భాగంగా శుక్రవారం చాపాడు మండల నాయకులు పాల్గొన్నారు కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి , మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మేకల బాబు, నారపురెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, ప్రతాప్ రెడ్డి, సుదర్శన్, లోకేశ్వర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, కిరణ్, సుబ్బిరెడ్డి, రవీంద్ర, సుబ్బారాయుడు, మల్లికార్జున్ రెడ్డి, రాము, మధు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

హెల్త్ సెంటర్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పురపాలక కమిషనర్ వి.వి నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగర గుట్ట, మంగళ కాలనీలో ఉన్న వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా హెల్త్ సెంటర్ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహించకుండా సమయ పాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. విధులకు హాజరై సరిగా పనిచేయకుంటే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అసెంబ్లీ విలువలను కాపాడాలి

ప్రజాశక్తి - కడప

స్పీకర్ అసెంబ్లీ విలువలు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణు ప్రీతమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల అసెంబ్లీలో సభ్యులు అనుసరించిన తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభలో ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ విధంగా ముందుకు పోవాలో చర్చించాలే తప్ప ఇలా ఒకరిపై ఒకరు తిట్టుకొని సభ విలువలను తుంగ లోకితొక్కడం దారుణమని వాపోయారు. వైసిపి, టిడిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో గొడవ పడడం ద్వారా మీరు ప్రజలకు ఏం తెలియ జేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. రాజకీ యాల్లోకి రావాలనుకునే ఎంతో మంది యువతకు ఆదర్శంగా ఉండి, సభా విలువలను కాపాడాల్సిన అవసరమెంతైనా ఉందని చెప్పారు. స్పీకర్ నిష్పక్షపాతంగా, పార్టీలకతీతంగా సభా మర్యాదలు పాటించని సభ్యుల పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్నపూస మధు రెడ్డి పాల్గొన్నారు.

పోలయ్యపై రౌడీషీటర్ కేసు ఎత్తివేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు యంబడి పోలయ్యపై అక్రమంగా పెట్టిన రౌడీషీటర్ కేసును ఎత్తివేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్, ఎపి దళితవేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ ఒద్దేపోగు యోహాను, ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం, దళిత సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం పోరుమామిళ్లల మండల ప్రధాన కార్యదర్శి ఎస్ వీరయ్య అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా అన్వేష్, ఈశ్వరయ్య మాట్లాడుతూ కాశినాయన మండలం సావిశెట్టిపల్లెకు చెందిన ఎంబడి పోలయ్య ఏడేళ్లుగా వ్యవ సాయ కార్మిక సంఘంలో పనిచేస్తున్నారని చెప్పారు. కాశి నాయన మండలం అక్కెంగుండ్ల రెవెన్యూ పొలంలో స్థానికులకు ఎకరం భూమి ఇవ్వకుండా హైదరాబాద్, బెంగుళూరు ఇతర ప్రాంతాలకు చెందిన స్థానికేతరులకు ప్రభుత్వ భూములను వందల ఎకరాలు రెవెన్యూ యంత్రాంగం అప్పజెప్పిందన్నారు. ఆ భూములన్నీ స్థానిక పేదలకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2016 సంవత్సరం నుంచి పేదల చైతన్య పరిచి భూ పోరాటాలు చేయడంలో పోలయ్య చురుకైన పాత్ర పోషించారని చెప్పారు. బసన్నపల్లి గ్రామానికి చెందిన భూ కబ్జా దారుడు శ్రీనివాసులు అక్కిం గుండ్ల, సావిశెట్టిపల్లె, కత్తెర గండ్ల, ఇటుకలపాడు రెవెన్యూ గ్రామాలలో దాదాపు 300 ఎకరాలు పైగా ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో పొందాడని చెప్పారు. ఆ భూములను పేదలకు ఇవ్వాలని భూపోరాటం చేపట్టిన సందర్భంలో శ్రీనివాసులు పోలయ్యపై గడ్డపారతో దాడి చేసి అతనిపైనే తప్పుడు కేసులు నమోదు చేయించాడని పేర్కొన్నారు. కబ్జా దారులు ప్రభుత్వ భూములు దున్నకుండా అడ్డుకుని పోలీ స్స్టేషన్‌కు అప్పజెప్పితే రాజకీయ, ఆర్థిక అండదండలతో పోలీసుల ద్వారా పోలయ్యపైనే తప్పుడు కేసులు నమోదు చేయించారని చెప్పారు. సావిశెట్టి పల్లె గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎస్‌సికి కేటాయించడంతో పోలయ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశారని, దీన్ని అధికార పార్టీ నాయకులు ఏకగ్రీవం చేసుకోవడానికి నామినేషన్ చెల్లదని ఎన్నికల అధికారితో ప్రకటింపజేశారని వాపోయారు. తరువాత రాజంపేట సబ్ కలెక్టర్ పోటీ చెయొచ్చని డిక్లరేషన్ ఫారం ఇచ్చారని, పోలింగ్ ప్రశాంతంగా జరిగినా ఏకగ్రీవం కాలేదనే కక్షతో ప్రస్తుతం పోలయ్యపై రౌడీషీటర్ కేసు నమోదు చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దళిత యువకుడిపై పెట్టి అక్రమ కేసును ఎత్తివేయాలని లేకపోతే ప్రభుత్వ, పోలీసుల చర్యను ఎండగడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కలసపాడు మండల ప్రధాన కార్యదర్శి సగిలి గురయ్య, ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక కాశినాయన మండలం అధ్యక్షుడు చిన్న గురప్ప, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, వ్యవసాయ కార్మిక సంఘం కాశినాయన మండల నాయకులు పోలయ్య, సుబ్బారావు, బి. కోడూరు మండల సిపిఐ నాయకుడు ప్రసాద్ రావు, దళిత ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అన్వేష్



విద్యుత్ సమస్యలు నివారించాలని నిరసన

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ రైతు సేవా సమితి సమితి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ సమస్యలు నివారించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎ.వి. రమణ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ అదనపు ఛార్జీల పేరుతో భారం అధికంగా వేస్తున్నారని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాత్రి సమయాలలో అప్రకటిత విద్యుత్ కోత గంటల తరబడి విధించడం సరైందని కాదన్నారు. దీని వల్ల ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పెంచిన అదనపు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని , అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం అందుబాటులో ఉన్న విద్యుత్ అధికారి శివకుమార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షుడు సహదేవుడు, సమితి సభ్యులు అన్నవరం వెంకటేశ్వర్లు, అక్కిదారి రమేష్, అహ్మద్, గోపాల్, నాగరాజు, గంట వెంకటస్వామి, పుష్ప రాజ్, చొక్కా నారాయణ పాల్గొన్నారు.

వివి నగర్‌లో పూడికతీత పనులు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్‌లో శుక్రవారం సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా , దోమలు ప్రబలకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. సర్పంచ్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ కాలువల్లో పూడికను తొలగించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ముందుకు వెళ్తున్నానని శివచంద్రారెడ్డి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను అన్నారు. దాదాపు 80 శాతం కాలువలు పూర్తి చేశామన్నారు. త్వరలో మిగిలిన వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు కొనిరెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

చెన్నూరు : స్థానిక ఒకటవ వార్డు తూర్పు దళితవాడకు చెందిన ముద్దిగంగులయ్య సతీమణి రామలక్షుమ్మ మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఆమె అంత్యక్రియల మండల కో- ఆప్షన్ సభ్యులు వారిస్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆమె మృతికి సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో యువత చేరిక

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం ఎగువ లింగాల గ్రామానికి చెందిన దినేష్ సాయి, బ్రహ్మానందరెడ్డి, రవితేజ, ఆది కేశవరెడ్డి, శివరాం ,చరణ్, విజయ వర్ధన్, విశ్వనాథ్, రామాంజనేయులు, కులయప్ప, మరి కొందరు యువకులు శుక్రవారం టిడిపి కార్యాలయంలో బిటెక్ రవి సమక్షంలో టిడిపిలో చేశారు. వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లింగాల మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడే విధంగా పని చేయాలని వారికి ఈ సందర్భంగా బిటెక్ రవి సూచించారు. వ్యక్తిగత కక్షతోనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించారని, రాబోయే ఎన్నికల్లో పులివెందులలో పసుపు జెండా ఎగురవేయడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, నాయకులు సింహాద్రిపురం మండలం ముసలి రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి, బొజ్జ మై సూరారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, అమర్ పాల్గొన్నారు.

మహిళా బిల్లు మద్దతుపై హర్షం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పార్లమెంట్‌లో మహిళా బిల్లుకు వైసిపి ప్రభుత్వం మద్దతు తెలపడంపై మహిళా కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టక ముందే మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎంపీలు మద్దతు తెలపడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళా అభ్యుదయం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలూ కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి నాయకుడికి వచ్చే ఎన్నికలలో మహిళలంతా మద్దతు తెలిపి తిరిగి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహిళ కౌన్సిలర్లు లక్ష్మి భార్గవి, లక్ష్మి ప్రసన్న, షాహిద, శివలక్ష్మి, రాజేశ్వరి, కాంతమ్మ, గుల్జార్ రజియా,శ్యామల దేవి పాల్గొన్నారు.

25న చలో విజయవాడ

ప్రజాశక్తి -ఖాజీపేట

అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 25న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపిపి ఎడబ్ల్యుహెచ్ఒ రాష్ట్ర అధ్యక్షులు జంపన గంగావతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు సంఘాల అంగన్వాడీ యూనియన్ల ఐక్య కార్యాచరణలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త మహా ధర్నాలో పాల్గొనాలని అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్య ఉద్యమాలే శరణ్యమని పేర్కొన్నారు.

ఘనంగా వినాయకుడి నిమజ్జనం

ప్రజాశక్తి-కాశినాయన

మండల కేంద్రమైన నరసాపురంలో వినాయకుడి విగ్రహ నిమజ్జనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో ఉత్సవాల్లో తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు మాజీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి శ్వేతా రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు వినాయకుడి లడ్డును వేలం వేశారు. రాముల వారి దగ్గర గుండం శివారెడ్డి మెయిన్ సెంటర్ లో, పగడాల శ్రీరాములు ఆంజనేయ స్వామి గుడి దగ్గర మన్నేటి సుబ్బారెడ్డి, మరాఠి వీధిలో ఖాతా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. అందులో భాగంగా మెయిన్ సెంటర్లో ఉన్నటువంటి వినాయకుని విగ్రహం వద్ద పగడాల శ్రీరాములు అనే వ్యక్తి వేలంలో లడ్డును దక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.వి సుబ్బారెడ్డి, ఖాతా రమణారెడ్డి, శంకరయ్య, సామ్రాట్, సంజీవ రాయుడు, మహిళలు పాల్గొన్నారు.

కొత్తకొట్టాలలో అన్నదానం

ప్రజాశక్తి - ముద్దనూరు

వినాయక చవితి సందర్భంగా స్థానిక కొత్తకొట్టాల వీధిలో శ్రీ గురు యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద శుక్రవారం నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప ,ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు చైర్ పర్సన్ ఉమాదేవి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. .కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా మాజీ సర్పంచ్ నాగ మల్లమ్మ, మాజీ ఎంపిటిసి వరదారెడ్డి, నియోజకవర్గ వైసిపి యువ నేత డాక్టర్ నవజ్యోత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓబులేసు యాదవ్, నాగేంద్ర, బాబు, రంగనాయకులు, షరీఫ్, దస్తగిరి, గురుతేజ, ప్రజలు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న గుర్రప్ప

స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్

'మిట్స్' విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, కళాశాలలో బి.టెక్ చదువుతున్న 107 మంది విద్యార్థులకు అల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ), న్యూ ఢిల్లీ స్కాలర్‌షిప్‌లు అందాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ప్రతి ఏటా ఎఐసిటిఇ వారు మెరిట్ విద్యార్థులకు రూ.50 వేలు చెప్పున అందజేస్తుందని, మెరిట్ బేసిస్‌తో ఈ స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా అభినందనలు తెలియాజేశారు.

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-రాయచోటి

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి కె.ఎన్.రాజు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్, తంబళ్లపల్లి ఇన్‌ఛార్జి దుమ్ము చిన్న, మదనపల్లి టౌన్ ఇన్‌ఛార్జి వై.రాజా, ఎంఆర్‌పిఎస్ మదనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి శేఖర్, పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎర్రయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు నిరాహారదీక్ష శిబిరంలో మధ్యాహ్నం వరకు నిరాహార దీక్ష నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ఎదుట పోలీస్ బందోబస్తు నడుమ ఈ పార్లమెంట్ సమావేశంలోని వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో షెడ్యూల్ కులాల ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని తెలిపారు. రాబోవు రోజులలో షెడ్యూల్ కులాలకు సంపూర్ణ న్యాయం చేయలేకపోతే రాజకీయ గుణపాఠం చెబుతామన్నారు. పార్లమెంట్‌లో ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ కలెక్టర్ గిరీషకు ఎంఆర్‌పిఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు ఎస్.స్వర్ణలత, కె.వి.పల్లి మండల ఎంఆర్‌పిఎస్ ఇన్‌ఛార్జి వంగళ్ల శ్రీనివాసులు, కె.వి.పల్లి ఎంఎస్‌పి మండల ఇన్‌ఛారి దొడ్డి చలపతి, దేవపట్ల ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు ఈపూరి వెంకటరమణ, పీలేరు మండల ఇన్‌ఛారి చరణ్, ప్రచార కార్యదర్శిలు మోపూరు మంజునాథ్, అంజిబాబు, అమృతపురి నాగేశ్వరయ్య, రాజు, బేత పూరి ప్రణీత్, వేతుపూరు మదన మోహన్, రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు విశేష స్పందన

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో జరిగిన సదరం క్యాంపుకు విశేష స్పందన లభించింది అని వైద్య బృందం తెలిపింది. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణంలో జరిగిన ఈ క్యాంపులో ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు చేశామన్నారు. ఈ శిబిరంలో ఎముకలకు సంబంధించిన వివిధ సమస్యలతో బాధపడుతూన్న 70 మంది పాల్గొన్నారన్నారు. కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ డి.సోమశేఖర్‌రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ పివి.గిరిబాబు, ఆరోగ్య పరిశీలకులు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారన్నారు.

సదరం క్యాంపులో రోగులను పరీక్షిస్తున్న వైద్య బృందం

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రాజేశ్వరి

సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వరి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రాజేశ్వరి తెలిపారు. శుక్రవారం రాయచోటిలోని సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు ఎస్.శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ 48 ఏళ్ల నుంచి ఇప్పటి వరకు గ్రామీణ, పట్టణ మురికివాడలలో నివసించు పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన గర్భిణులు, బాలింతలు, 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు సేవలు, ప్రభుత్వ నిర్దేశిత ఉద్దేశాలు నెరవేర్చే దిశలో అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అతి తక్కువ గౌరవ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదని, నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగక అంగన్వాడీలకు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని వాపోయారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సంబంధిత మంత్రులు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ కంటే వేయిలు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ హామీ నెరవేరలేదని, పైగా వివిధ రకాల యాప్స్ పేరుతో ఇబ్బందులు పెడుతూ, మానసిక వత్తిళ్లకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు మూడు సంస్థల అనుబంధ అంగన్వాడీ సంఘాలు ఈ నెల 25న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చాయని తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్‌కు కనీస వేతనాలు చెల్లించాలి, తెలంగాణ కన్న అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు చేయాలని, మినీ సెంటర్లన్ని మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్, వివిధ రకాల యాప్‌లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలని, రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలని, వేతనంలో 50 శాతం పెన్షన్‌గా ఇవ్వాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని, నాణ్యమైన సరుకులు లబ్ధిదారులకు ఖచ్చితమైన కొలతలతో ప్రతినెల 5వ తేదీలోపుగా సకాలంలో సెంటర్లకు అందించాలని తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం ఐక్య కార్యాచరణలో మూడు సంఘాలు 25న ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు మధురవాణి, ఓబులమ్మ, శ్రీరమాదేవి, గౌరి, శ్రీవాణి, రాధాకుమారి పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : విజయవాడలో ఈ నెల 25వ తేదీన నిర్వహించే ధర్నాను జయప్రదం చేసేందుకు అంగన్వాడీలు తరలి రావాలని యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎన్.రమాదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఎస్.శ్రీలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాధ పాల్గొన్నారు

బండలాగుడు పోటీల్లో పాల్గొన్న యువకులు

యువకులచే బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-వల్లూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి పురస్కరించుకొని శుక్రవారం యువకులచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. సాధారణంగా ఉత్సవాలలో వృషభ రాజులచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తారు. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా వినూతనంగా ఆలోచించిన వినాయక చవితి కమిటీ నిర్వాహకులు యువకులచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. జిల్లాలోనే తొలిసారిగా మనసులచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో వినాయక చవితి కమిటీ సభ్యులు జి.విశ్వనాథరెడ్డి, ఐ.వెంకట సుబ్బారెడ్డి, కె.సుబ్బరామిరెడ్డి, కె.సురేష్‌రెడ్డి, ఎన్.జోగిరెడ్డి, డి.భాస్కర్‌రెడ్డి, ఎన్.భాస్కర్‌రెడ్డి, పి.ఎల్లారెడ్డి, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

బైక్ జాతాను జయప్రదం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 1974 ఆగస్టు 10వ తేదీ ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణోత్సవ ఆవిర్భావ వేడుకలకు సన్నాహకంగా హిందూపురం నుండి బైక్ జాత కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ జాతాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం యుటిఎఫ్ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయ సంఘంగా విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎనలేని కృషిని చేస్తున్న సంఘంగా యుటిఎఫ్ ఉన్నదని అక్టోబర్ ఒకటో తేదీన విజయవాడలో జరుగు స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. యుటిఎఫ్ ఆవిర్భావం నుండి రీ గ్రూపింగ్ స్కేల్స్ సంబంధించి అయితేనేమి ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీములకు సంబంధించి, అప్రెంటిస్ విధానం రద్దు చేయడంలో అనేక సమస్యలపై నిరంతరం పోరాడి పరిష్కారాలు చూపిందని, భవిష్యత్తులో కూడా బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తున్న పాఠశాలల విలీనాన్ని, ఉద్యోగ ఉపాధ్యాయులకు నరక కూపంలా మారిన జిపిఎస్ రద్దుకు రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు గోపీనాథ్ కిరణ్ కుమార్ దేవ దత్తం ప్రకాష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) గౌరవాధ్యక్షులు సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్పొరేషన్ల వద్ద ఈ నెల 25 వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. నేట ధరలకు అనుగుణంగా వేతనాలు రూ.25 వేలు ఇవ్వాలన్నారు. ఆప్కాసు విధానం రద్దు చేసి కార్మికుల సంక్షేమపథకాలు అమలు చేయాలన్నారు. రెగ్యులర్ కార్మికులకు సిపిఎస్ అమలు చేయాలని తదితర డిమాండ్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంటి, సాల్మన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయకుమార్, రవికుమార్, గుర్రమ్మ, లక్ష్మీదేవి, రమాదేవి, నీతమ్మ, శాంతి, మరియమ్మ, ప్రమీలమ్మ, సుగుణమ్మ, రవణమ్మ పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పోలింగ్ స్టేషన్లలో సమస్యలుంటే చెప్పండి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గంలోని 301 పోలింగ్ స్టేషన్‌లలో ఏ సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఆర్‌డిఒ వెంకటేశులు కోరారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ బూత్‌లలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పులివెందుల పట్టణంలో ఓకే కాంపౌండ్‌లో ఉన్నటువంటి పోలింగ్ బూతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పోలింగ్ స్టేషన్లలో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియ చెప్పాలని కోరారు. ఓటర్ల జాబితాలో కూడా పేరు మార్పులు, గ్రామాల మార్పులు ఉన్నా కూడా తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగాధర్‌రెడ్డి, శివ ప్రసాద్‌రెడ్డి, హఫీజ్, కిషోర్, కాంగ్రెస్ నుంచి వేలూరు శ్రీనివాసరెడ్డి, తిరుపాల్రెడ్డి, తెలుగుదేశం నుంచి మధుసూదన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, అధికారి మాధవ కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కెవికెను సందర్శించిన వాటర్‌షెడ్ రైతులు

ప్రజాశక్తి చింతకొమ్మదిన్నె

పులివెందుల ప్రాంత వాటర్‌షెడ్ రైతుల ప్రయోజనార్థం కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్తంగా కలిసి ఏడు రోజుల పాటు శిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ క్షేత్ర పరిశీలనలు, ప్రథమ శ్రేణి క్షేత్రాలు, సామూహిక ప్రథమసేని ప్రదర్శన క్షేత్రాలు, అనేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, రోగ నిర్ధారణ క్షేత్ర సందర్శనలు, కెవికెలో పండించిన నాణ్యమైన విత్తనాలను, అంటూ మొక్కలను,నారు మొక్కలను వానపాముల ఎరువులను రైతులకు అందిస్తారని చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో మంగళ, శుక్రవారాల్లో రైతులకు సలహాలు సూచనలు అందజేస్తారని చెప్పారు. అనంతరం రైతులకు కెవికెలో ఉన్న వివిధ విభాగాల ప్రదర్శన, వానపాములు ఎరువుల తయారీ కేంద్రం, మేకల పెంపకం కేంద్రం, బెడస కోళ్ల పెంపకం కేంద్రం, చిరుధాన్యాలకు విలువను జోడించి యంత్రాలను, ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్న పంటలను నీటి కుంటలను వీక్షించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మహేష్ బాబు, స్వామి చైతన్య,శి ల్పకళ, సాయి మహేశ్వరి రైతులు పాల్గొన్నారు.

డెంగీ, మలేరియా జ్వరాలపై ముందస్తు సర్వే

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్): డెంగీ, మలేరియా జ్వరాలపై ముందస్తు సర్వే మలేరియ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని గోపవరం పంచాయతీలోని ద్వారకానగర్, సోములవారిపల్లె పంచాయతీలోని పెన్నానగర్, కొత్తపల్లె పంచాయతీలోని ఖాదరాబాద్‌లో డెంగీ, మలేరియ, సాధారణజ్వరాలపై ముందస్తు సర్వే, లార్వ సర్వే చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వరప్రసాద్, చంద్ర కళ, ఆరోగ్య కార్యకర్త చంద్ర శేఖర్, జ్యోతి, అరుణ, ఆశా నాగలక్ష్మి, బాలనాగమ్మ, మాబూచాన్ పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్‌లో ఉషా కిరణ్ విద్యార్థి ప్రతిభ

వేంపల్లె : జాతీయ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ఉషాకిరణ్ పాఠశాలకు చెందినగజ్జల హర్షిని ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ బిఎస్.రమణారెడ్డి చెప్పారు. శుక్రవారం విద్యార్థి హర్షినిని ప్రతిభ చూపిన హర్షిని రాష్ట్ర స్థాయి సెమినార్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. చిరుధాన్యాలు పౌష్టిక ఆహారమా– ప్రీతికర ఆహారమా అనే అంశంపై పులివెందులలోని రమణప్ప సత్రంబాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సెమినార్ నిర్వహించినట్లు చెప్పారు. 25న విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సెమినార్‌కు హర్షిని హజరు అవుతుందని చెప్పారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్ అంధకారం

కడప అర్బన్: ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు అంధకారమేనని ప్యానల్ లాయర్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కెఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్, యాంటీ సెక్సువల్ హెరాస్మెంట్, ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం వారి సంయుక్త అధ్వర్యంలో బి.టెక్ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడడం వల్ల కలిగే పరిణామాలు, చట్టపరమైన శిక్ష, చర్యలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి.ప్రేమకుమార్, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతులు, కన్వీనర్ డాక్టర్ ఐ.వాణి పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

యువజనోత్సవాల్లో జ్ఞానాంబికా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రభుత్వం నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించినట్లు కళాశాల కళాశాల రెస్పాండెంట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం రాజంపేటలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి పలువురు డిగ్రీ కళాశాల విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. జానపద నృత్య పోటీల్లో పాల్గొన్న జ్ఞానంబిక కళాశాల విద్యార్థులు బంజారా గ్రూప్ డాన్స్‌లో ప్రథమ బహుమతి, కోయ గ్రూప్ డాన్స్‌లో రెండవ బహుమతి, ఫోక్ గ్రూప్ సాంగ్ మొదటి బహుమతి, ఫోక్ సోలో డాన్స మొదటి బహుమతి, సోలో కోయ డాన్స్‌కు రెండవ బహుమతి, సోలో ఫోక్ సాంగ్‌కు రెండవ బహుమతి సాధించారని పేర్కొన్నారు. ఈ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని, జానపదాలు వాటి ప్రముఖ్యతను డాన్స్ రూపంలో, పాట రూపములో చాటి చెప్పారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను ప్రిన్సిపల్ ఎస్.రమాదేవి, డాన్స్ మాస్టర్ సురేష్, సౌజన్యలు అభినందించారు.

నిరంకుశ ఆలోచన మారాలి

జమ్మలమడుగు: కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కింది స్థాయి ఉద్యోగులు, కార్మికులపై ఉన్నత అధికారుల ప్రవర్తన వారి మానసిక క్షోభకు గురిచేస్తున్నారని, వారి నిరంకుశ ఆలోచనను మార్చుకోవాలని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాయకులు, అధికారుల ముందు కుర్చీలలో కూర్చోకూడదా? నిలబడే ఉండాలని ఆదేశాలు జారీ చేయడం బాధాకరమన్నారు. అధికారులు లేని సమ యంలో ప్రభుత్వ ఆఫీసులో ఎక్కడే కానీ కూర్చోకూడదని పదేపదే కులాని గుర్తు చేస్తూ, కులం పేరుతో దూషిస్తూ 'మిమ్మల్ని ఉద్యోగాలలో పెట్టుకోవడం మా బుద్ధి తక్కువ' అని పదేపదే చెప్పడం శోచనీయమన్నారు .ఇలాంటి మాటలు అధికారుల నోట రావడం బాధాకరమన్నారు. ప్రభుత్వ అధి కారులు మానసిక కుల రక్కసిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, ఆర్‌డిఒ ఇలాంటి ప్రభుత్వ అధికా రులపైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి. వినయ్, నరేంద్ర, బాష పాల్గొన్నారు.

బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

మదనపల్లె అర్బన్: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై వైసిపి మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అన్న మయ్య సర్కిల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, కాశీ శ్రీరామ్ వాల్మీకి, ప్రభాకర్, సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరమణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమ కేసుల్లో ఇరికించి రిమాండుకు తరలిం చడంతో నంద మూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాలకు హాజరై పార్టీ బరువు బాధ్యతలు మోస్తున్నారన్నారు. మంత్రులు అంబటి రాంబాబు, రోజాలు తిన్నది అరగక ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీలో అంబటి రాంబాబు మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం ఆయన అజ్ఞానానికి నిదర్శ నమన్నారు. ఇక మంత్రి రోజా సిఎం జగన్ మోహన్ రెడ్డిని సింహం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ సింహం అనే పదానికి సరైన నిర్వచనం బాలయ్య అని గుర్తుచేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పరిసరాల శుభ్రతపై ర్యాలీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ర్యాలీలో కమిషనర్ మనోహర్, సిబ్బంది

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కొచ్చిన ఇండియన్ స్వచ్ఛత సేవా కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం బి.కొత్తకోట నగర పంచాయతీ, దిగువ బస్టాండ్ కట్ట మీద పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ పి.ఆర్.మనోహర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు తమ ఇళ్లతోపాటు పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పరిసరాల పరిశుభ్రతలో భాగంగా తడి,పొడిచెత్త వేరు చేయుట తదితర అంశాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు.నగర పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహిం చారు. పట్టణ పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాల న్నారు. నగర పంచాయతీని స్వచ్ఛసర్వేక్షన్ సర్వేలో ముందు వరుసలో నిలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, నగర పంచాయతీ సిబ్బంది తేజ, మోహన్, రాంబాబు పాల్గొన్నారు

డ్రాపౌట్స్ లేకుండా చర్యలు చేపట్టాలి : డిఇఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు డ్రాపౌట్స్ లేకుండా మండల విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. శుక్ర వారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒలు పద్మావతి, నారాయణలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువచ్చిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించి విద్యార్థులకు కావలసిన అన్ని వసతులను సమకూర్చిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, విద్యావంతులైన ఉపా ధ్యాయులు అందుబాటులో ఉన్నారని విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేలా వారిని ప్రోత్సహిం చాల న్నారు. పాఠశాల దశలో విద్యను నిలిపివేసిన విద్యార్థులను గుర్తిం చి తిరిగి వారిని తరగతులలో చేర్పించాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి పాఠశాల దశలో డ్రాప్ అవుట్ కాకుండా చూడా లన్నారు. అలాగే గతంలో పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులను తిరిగి రీ-అడ్మిషన్ చేయించాలని లేదా ఫెయిల్ అయిన సబ్జెక్టులలో పరీక్షలు రాసేలా వారిపై ప్రత్యేక శ్రద్ధ

ఎంఇఒలకు సూచనలిస్తున్న డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం

చూపాలన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా కూడా విద్యార్థులు చదువుకొనే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో రక్తహీనత కలిగిన పిల్లలను గుర్తించి వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలలను బలోపేతం చేయటానికి ఎంఇఒ లతోపాటు ఉపాధ్యా యులు సిబ్బంది కలసి కట్టుగా ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇ ఒలు పద్మావతి, నారాయణ, నరసింహులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

గోపనపల్లిలో పొలంబడి

గాలివీడు : మండలంలోని గోపనపల్లి గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రైతులతో మాట్లాడుతూ సాగు చేసిన పంటలకు వర్షపు నీరు తక్కువగా అను కూలించడంతో పంటలు దెబ్బ తినకుండా ఉండడానికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వర్షం పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతుల దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అరుణ, రైతులు పాల్గొన్నారు.

ఇన్నోవా, బైక్ ఢీ : వ్యక్తి మృతి

చెన్నూరు : మండల పరిధిలోని చిన్నమాచుపల్లి వద్ద ఇన్నోవా వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొని సయ్యద్‌జహీర్(25) అనే యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతు డు చెన్నూరు మైనార్టీ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించామని, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

27న బి.కొత్తకోట మండల సమావేశం

కొత్తకోట : మండల సాధారణ సర్వసభ్య సమావేశం 27న బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు ఎంపిడిఒ శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' వైద్య సేవలు తనిఖీ

పజాశక్తి-కలికిరి

స్థానిక మండల కేంద్రంలోని పత్తేగడ గ్రామపం చాయతీ కొటాలలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మంలో హాజరైన రోగుల వివరాలు సంబంధించిన డేటా ఎంట్రీ ఆపరే టర్లు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని, అన్ని రకాల మందులు ప్రోటోకాల్ ప్రకారం అందుబాటులో ఉంచుకో వాలనిన సూచించారు. ఎన్‌సిడి, సిడి సర్వే పూర్తి చేసుకో వాలని ఒపి పూర్తయిన తర్వాత మధ్యాహ్నం ఆ గ్రామంలో మంచానికి పరిమిత మైన రోగులను సందర్శించి వైద్యసేవలు అందించా లన్నారు.గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి విద్యార్థులు కు ఫ్రైడే డ్రైడే పై అవగా హన కల్పించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కావ్య, ఎంఎల్‌హెచ్‌పి,ఎఎనఎం పార్వతి ఆశాకా ర్యకర్తలు,104 సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిఫల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో

O.S No. 452/2022

Muthyala Anuradha W/o. M.V.N. Prabhu, Hindu, House Wife, D.No: 4/96, Nehru Road, Proddatur Town, Y.S.R. Kadapa (Dt) .. Plaintiff

V/s

Vaddhi Giridhar S/o. Ranganadha Swamy, Hindu, Finance Business, D.No: 2/681-2, Bhakarapet Street, Proddatur Town. .. Depandant

దావా సమన్, నోటీసు

పై నెంబర్ దావాను ప్రతివాది పైన దావా రీకవరికి గాను దావా దాఖలు చేయడమైనది. దావా మధ్య కాలంలో I.A. 758/2022 గా Attachement Petition దాఖలు చేయడమైనది. దావాలో మరియు పిటిషన్ ప్రతివాది, రెస్పాండెంట్ అయిన నీవు పై కోర్టులో 04-10-2023వ తేదిన ఉదయం 10-30 ని॥లకు నీవు గానీ, నీ తరుపున వకీలు గారు గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట నీ పైన పరోక్షంగా తీర్మాణించబడును.

వాయిదా తేది : 04-10-2023

రాజశ్రీ కోర్టువారి వుత్తర్వు మేరకు

శ్రీ కె. సత్యనారాయణ,

అడ్వకేట్, ప్రొద్దుటూరు. సెల్: 9440074569

IN THE COURT OF HON'BLE V Additional DISTRICT JUDGE (MACT) : RAYACHOTY

M.V.O.P. No. 26/2022

పటాన్ హుస్సేన్. **...పిటిషనర్**

Vs

పట్టుపోగుల ఉపేంద్రకుమార్, S/o పి.కృష్ణయ్య, డోర్‌నెం. 3/93, రంగాపురం గ్రామం, ఖాజీపేట మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. **...రెస్పాండెంట్ నెం.1**

<u>మొదటి రెస్పాండెంట్‌కి నోటీసు</u>

పైన తెలిపిన కోర్టు నందు పై పిటిషనరు నష్టపరిహారం కోసం రెస్పాండెంట్స్ పైన ఎం.వి.ఓ.పి. దాఖలు వేసియు న్నారు. అందులో రెస్పాండెంట్ నెం.1 అయిన మీ హాజరు కొరకు 29.09.2023వ తేదీన పై కోర్టులో వాయిదా వున్న ది. కావున మీరు గాని, మీ తరపున వకీలు గాని పై తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలయును. లేనిచో మీ పరోక్షముగా పై కోర్టు వారు తీర్మానించెదరు.

//కోర్టు ఉత్తర్వుల మేరకు//

పి.సాయిసత్యనారాయణ,
టి.వి.రమణ,
పిటిషనరు తరపు న్యాయవాదులు,
రాయచోటి.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM

O.S. No. 151/2020

Andhra Pragathi Grameena Bank, Represented by its Senior Manager, Kamalapuram Branch, Kamalapuram, Kadapa District.

...Plaintiff

Vs

Tadigotla Eswar Reddy, S/o. T. Veera Reddy, Hindu, aged about 55 years, Business, residing at near Railway Gate, Kamalapuram, having died his legal representatives wife and daughter i.e. Defendants No. 1 & 2.

1. Tadigotla Lakshmi Tulasamma, W/o. Late T. Eswar Reddy, Hindu, aged 50 years, Business.
2. Tadigotla Swapna, D/o. Late T. Eswar Reddy, Hindu, aged about 26 years, Housewife.

D-1 & D-2 are residents of Veera Reddy Ryth Depot, beside Bombay Complex, near Railway Gate, Kamalapuram Post & Mandal, Kadapa District.

3. Chittiboina Jayaramudu, S/o.C.Obanna, Hindu, aged about 56 years, Agriculture/ Business, residing at Sambaturu Village & Post, Kamalapuram Mandal, Kadapa District.

...Defendants

<u>NOTICE TO DEFENDANTS No.1 & 2</u>

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants No.1 and 2 to appear on 26-09-2023 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

// By Order of the Hon'ble Court//

B. SYAM SUNDER,
Advocate for plaintiff,
KADAPA.

రేషన్ సకాలంలో పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కలికిరి

రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు కార్డు లబ్దిదారులకు సకాలంలో రేషన్‌ను పంపిణీ చేయాలని తహశీల్దార్ భాగ్యలత ఆదేశించారు. శుక్రవారం రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లా డుతూ రేషన్ డీలర్లు ఎండీయూ ఆపరేటర్లకు సహకరించాలని సకాలంలో డిడిలు చెల్లించి ఎండి యు ఆపరేటర్లు వచ్చినప్పుడు సకాలంలో స్పందించి వారికి రేషన్ పంపిణీ చేయాలని తెలిపారు. ఎండియు ఆపరేటర్లు రేషన్ డీలర్ల దగ్గర నుంచి సరైన సమయంలో రేషన్ దిగుమతి చేసుకొని కార్డుదా రులకు సకాలంలో పంపిణీ చేసి ఎటువంటి అవకతవకలకు తావివ్వ రాదన్నారు. సక్రమంగా రేషన్ అందివ్వకుండా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకు నేందుకు వెనుకాడ బోమని చెప్పారు. కార్డుదారులకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి వెళ్లి రేషన్‌ను సకాలంలో అందించాలని ఎండియు ఆపరే టర్లకు సూచించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BADVEL

<u>I.A.NO: 146/ 2023</u>

O.S.No. 139/ 2016

KarumanchiJamaluddin, S/o. KhasimSaheb, Muslim, aged about 72 years, resident of DNO: 8/3/362, Venkataiah Nagar, Badvel Town and Mandal, Kadapa District.

...Petitioner/ Plaintiff

Vs

1. Katherapalli Polireddy, S/o Venkata Reddy aged about 35 years, D.No: 1-380,Kalasapadu Town and Mandal, Kadapa district.
2. Puli Bala Veera Reddy S/ o Veera Reddy ,aged about 67 years D.No:1/95, Kalasapadu Town and Mandal, Kadapa district. Having died His Lrs. Who are the proposed parties/ plaintiffs no:3 TO7
3. Puli Chennamma W/ o Puli Bala Veera Reddy aged about 70 years, house wife
4. Puli Veera Reddy S/o Puli Bala Veera Reddy, aged about 53 ,employee
5. Puli Eswara Reddy, S/o Puli Bala Veera Reddy, aged about 50, cultivation
6. Puli Maheshwara Reddy S/ o Puli Bala Veera Reddy aged about 48, employee
7. Puli Eswaramma D/o Puli Bala Veera Reddy aged about 53, house wife

Respondent/ Defendant No:3 to 7 are residents of D.No:1/95,Kalasapadu Town and Mandal, Kadapa district.

...Defendants

<u>NOTICE</u>

Please take this notice that the above petition filed by the petitioner / plaintiff for Set-aside the abatement order and for filling an application under XXIV rule 4 of CPC to bringing the proposed parties/ defendant No: 3 to 7 being the legal heirs to the defendant No:2 in the above suit against No:3 to 7 of you stands posted on 25-09-2023 for appearance of No:6 &7 of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocate failing which the matter will be decided in your absence.

A.RAJA REDDY,
D.M. AFTAB HUSSAIN
Advocates for the plaintiff

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BADVEL

<u>I.A.NO: 145/ 2023</u>

O.S.No. 139/ 2016

KarumanchiJamaluddin, S/o. KhasimSaheb, Muslim, aged about 72 years, resident of DNO: 8/3/362, Venkataiah Nagar, Badvel Town and Mandal, Kadapa District.

...Petitioner/ Plaintiff

Vs

1. Katherapalli Polireddy, S/o Venkata Reddy aged about 35 years, D.No: 1-380,Kalasapadu Town and Mandal, Kadapa district.
2. Puli Bala Veera Reddy S/ o Veera Reddy ,aged about 67 years D.No:1/95, Kalasapadu Town and Mandal, Kadapa district. Having died His Lrs. Who are the proposed parties/ plaintiffs no:3 TO7
3. Puli Chennamma W/ o Puli Bala Veera Reddy aged about 70 years, house wife
4. Puli Veera Reddy S/o Puli Bala Veera Reddy, aged about 53 ,employee
5. Puli Eswara Reddy, S/o Puli Bala Veera Reddy, aged about 50, cultivation
6. Puli Maheshwara Reddy S/ o Puli Bala Veera Reddy aged about 48, employee
7. Puli Eswaramma D/o Puli Bala Veera Reddy aged about 53, house wife

Respondent/ Defendant No:3 to 7 are residents of D.No:1/95,Kalasapadu Town and Mandal, Kadapa district.

...Defendants

<u>NOTICE</u>

Please take this notice that the above petition filed by the petitioner / plaintiff for Set-aside the deemed abatement to bringing the Proposed Parties/ respodents No: 3 to 7 as defendant No:3 to 7 in the above Suit Against No.3 to 7 of you stands posted on 25-09-2023 for appearance of No:6 &7 of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocate failing which the matter will be decided in your absence.

A.RAJA REDDY,
D.M. AFTAB HUSSAIN
Advocates for the plaintiff

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BADVEL

<u>I.A.NO: 147/ 2023</u>

O.S.No. 139/ 2016

KarumanchiJamaluddin, S/o. KhasimSaheb, Muslim, aged about 72 years, resident of DNO: 8/3/362, Venkataiah Nagar, Badvel Town and Mandal, Kadapa District.

...Petitioner/ Plaintiff

Vs

1. Katherapalli Polireddy, S/o Venkata Reddy aged about 35 years, D.No: 1-380,Kalasapadu Town and Mandal, Kadapa district.
2. Puli Bala Veera Reddy S/ o Veera Reddy ,aged about 67 years D.No:1/95, Kalasapadu Town and Mandal, Kadapa district. Having died His Lrs. Who are the proposed parties/ plaintiffs no:3 TO7
3. Puli Chennamma W/ o Puli Bala Veera Reddy aged about 70 years, house wife
4. Puli Veera Reddy S/o Puli Bala Veera Reddy, aged about 53 ,employee
5. Puli Eswara Reddy, S/o Puli Bala Veera Reddy, aged about 50, cultivation
6. Puli Maheshwara Reddy S/ o Puli Bala Veera Reddy aged about 48, employee
7. Puli Eswaramma D/o Puli Bala Veera Reddy aged about 53, house wife

Proposed Parties/Respondent/ Defendant No:3 to 7 are residents of D.No:1/95,Kalasapadu Town and Mandal, Kadapa district.

...Defendants

<u>NOTICE</u>

Please take this notice that the above petition filed by the petitioner / plaintiff for Join Proposed Parties/ Defendants No: 3 to 7 being the legal heirs of defendant No:2 and Consequential amendment whereever necessary in the above Suit Against No.3 to 7 of you stands posted on 25-09-2023 for appearance of No:6 &7 of you before the Hon'ble court at 10.30 AM either by yourself or through your advocate failing which the matter will be decided in your absence.

A.RAJA REDDY,
D.M. AFTAB HUSSAIN
Advocates for the plaintiff

INTHE COURT OFTHE HON'BLE PRINCPAL SENIOR CIVIL JUDGE :: KADAPA

I.P. No. 51/2023

Gadiraju Raghuvamsi, S/o Srinivasa Raju, Aged about 43 years, Hindu, Daily wage Labour, Residing at Rented house, D.No.1/1842-B, Gandhi Nagar, Opp. P.F. Office, Yerramukkapalli, Kadapa City, YSR Kadapa District.

...Petitioner/ Debtor

Vs

1. Chinthakunta Arun Kumar, S/o Venkataiah, Aged about 29 years, Business, R/o D.No. 4/15, Penikalapadu Village, Kadapa District.
2. Arigela Sainath Royal,S/o Mahesh Chandra Nath, Aged about 29 years, Hindu, Business, R/o D.No. 81/52, Saipeta street, Kadapa City.
3. P. Avinash, S/o Late P. Subbarao, Aged about 32 Years, Business, R/o D.No. 3/616, Rajareddy Street, Kadapa City and District.
4. Lomada Kishore Kumar Reddy, S/o Subba Reddy, Aged about 43 years, Hindu, Business, R/o D.No.1/537-2, Maruthi Nagar, Kadapa City and District.
5. Lomada Kuldeep Kumar Reddy, S/o Subba.Reddy, Aged about 39 years, Hindu, Business, R/o D.No. 2/437-2, Maruthi Na€)ar, Kadapa City and District.
6. Gogula Venkata Siva Kishore, S/o Bala Venka tesu, Aged about 30 years, Hindu, Business, R/o D.No. 4/65, Chilakalabaavi Street, Kadapa City and District.

...Respondents/ Creditors

<u>NOTICE</u>

Where as the petitioner filed the insolvency petition before the Hon'ble Principal Senior Civil Judge Court, Kadapa and the same is posted for your appearance on 10-10-2023, you are here by directed to appear before the Hon'ble Court at 10.30 a.m., in person or through your Counsel, otherwise the petition may be decided in your absence.

// By Order of the Court//

P. RAMPRASAD REDDY,
M. GANGA SEKHAR,
M.B. PRABHAKAR,
Advocates, KADAPA City.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి-కలకడ

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించి నట్లు ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈనెల 30వ తేదీ నుండి వచ్చేనెల 13వ తేదీ వరకు మండలంలోని పాఠశాలలో, సచివాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 30న పాటవారిపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో డాక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలోను, ఆక్టోబర్ 3 నుంచి ప్రాథమికోన్నత పాఠశాల ముడివారిపల్లి, డాక్టరు జవహర్‌బాబు ఆధ్వర్యంలో జరుగు తుందన్నారు. 4న కోటగుడిబండ సచివా లయం నందు డాక్టర్ మల్లికార్జున ఆధ్వర్యం లోను, 5న ప్రాథమికోన్నత పాఠశాల దిగువపాలెంలో డాక్టర్ జవహర్‌బాబు ఆధ్వర్యంలో, 6న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనలో డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని చెప్పారు. 7న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కదిరాయచెరువులో డాక్టర్ జవహర్‌బాబు ఆధ్వర్యంలో, 10న తేదీన నడమిచర్ల సచివాలయంలో డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో, 11న కలకడ దొడ్డిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ ఎం.వి కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. 12న ఎర్రయ్యగారిపల్లి సచివాలయం డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలోను, 13వ తేదీన దేవలపల్లి ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

అంగన్వాడీ కేంద్రాల నుంచి చిన్నపిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని డిపిఒ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం దళితవాడలో అంగన్వాడీ కేంద్రాన్ని సిడిపిఒ సుజాతతో కలిసి వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వారికి తప్పకుండా అందించాలని సూచించారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్‌ను అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లల కోసం తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. బాలింతలు, చిన్న పిల్లల్లో క్రమం తప్పకుండా బరువు, ఎత్తు రక్తహీనతను పరిశీలించాలన్నారు. రక్తహీనత లోపం లేకుండా పాలు, గుడ్లు, కూరగాయలు వంటి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డితో కలిసి బండ్లపై గ్రామంలోని సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. సంపద తయారీ కేంద్రాల నుంచి ఎరువులను తయారు చేసి సంపాదన సృష్టించి వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ భాను లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

కలకడ: గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఎంపిపి శ్రీదేవిరవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ నల్లగుట్టపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు సరైన రీతిలో పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని అలాంటి పోషకాహారం కలిగిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్నారని వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గర్భిణులకు సమతుల్య ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్ స్వాతికుమారి, ఎఎన్ఎం అంజనాదేవి, ఎంఎల్‌హెచ్‌పి నందిని, ఆశ వర్కర్లు చంద్రకళ, లక్ష్మీదేవి, రమాదేవి, సత్యకుమారి పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' వినతులకు సత్వర పరిష్కారం : జెసి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జెసి ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులకు తక్షణ పరిష్కారం చూపించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్‌ఐ రమణారెడ్డి అధ్యక్షతన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని ఎంపిడిఒ శేషగిరిరావు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను స్థానికంగానే పరిష్కరించటానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రజలు జిల్లాలోని నలుమూలలల నుంచి ఎన్నో వ్యయప్రయాసలకుకోర్చి జిల్లా స్థాయిలో జరిగే స్పందన కార్యక్రమానికి వస్తుంటారని అన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను గుర్తించి మండల స్థాయిలోనే ప్రజా సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతలను అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సాధ్యమైనంత వరకు అక్కడకక్కడే పరిష్కరించి ఫిర్యాదుదారుల్లో సంతృప్తి స్థాయిని పెంచాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మొత్తం 249 వివిధ శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు అందించారు. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి రాగా, కొన్ని ఇళ్లు, పింఛన్లకు సంబంధించినవి వచ్చినట్లు ఎంపిడిఒ శేషగిరిరావు తెలిపారు. రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన ఎస్.నాగమ్మ తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని, అగ్రహారం గ్రామానికి చెందిన పి.శకుంతల తనకి వృద్ధాప్య పింఛను మంజూరు చేయించాలని కోరినట్లు తెలిపారు. కొండయ్యగారిపల్లి గ్రామానికి చెందిన కే.చిన్నప్ప తనకు గత రెండు నెలల క్రితం వృద్ధాప్య పింఛను తొలగించారని తిరిగి పించను పునరుద్ధరించాలని వినతులను సమర్పించినట్లు పేర్కొన్నారు. వెంగంవారిపల్లి గ్రామానికి చెందిన పి.వెంకట సుబ్బయ్య తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయించాలని అర్జీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇ-పంట నమోదులో వేగం పెంచాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని నిమ్మనపల్లి, ముష్టూరు రైతు భరోసా కేంద్రాల పరిధిలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతుల సాగు చేసిన పంటలను స్థానిక రైతు భరోసా వ్యవసాయ సహాయకులు ఇ-పంటలో నమోదు చేశారని, దానిని సూపర్ చెక్ ద్వారా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఇ-పంటలో నమోదు చేసిన పంటను స్థానికంగా ఉన్న పంటను పరిశీలించారు. మండల వ్యాప్తంగా 4624 ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేయగా ఇప్పటివరకు 4450 ఎకరాల్లో పంటలను ఇ-పంటలో నమోదు చేశారని అన్నారు. 96 శాతం రైతులు సాగుచేసిన పంటలను ఇ-పంటలో నమోదు చేయగా మిగిలిన నాలుగు శాతం కూడా వీలైనంత త్వరగా నమోదు చేయాలన్నారు. రైతులు సాగు చేసే ప్రతి పంటను వంద శాతం ఇ-పంటలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

పంట నమోదును పరిశీలిస్తున్న చంద్రనాయక్

రైతులకు ఇకెవైసి ని కూడా వందశాతం పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్, రైతు భరోసా వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ, తహశీల్దార్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అక్టోబర్ 1న నిర్వహించే రెవెన్యూ 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సిఆర్ఎ నుంచి డిప్యూటీ కలెక్టర్ల వరకు ప్రతి ఒక్కరూ హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ సుబ్రహ్మణ్యంరెడ్డి కౌన్సిల్ సమావేశ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి గ్రామ రెవెన్యూ సహాయకుల నుంచి డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. కౌన్సిల్ సమావేశానికి రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల మంత్రి ధర్మాన ప్రసాదరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రెవెన్యూ శాఖ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి.సాయిప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణు గోపాల్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల ఐక్యతను చాటడానికి నిర్వహించే ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ హై స్కూల్ ప్రాంగణంలో ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఎంఇఒ చక్రధర్‌రాజు, నాగతి రుమలరావు ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయని మండల కో-ఆర్డినేటర్ పీడీ బాలశేఖర్ తెలిపారు. ఎంఇఒలు, క్రీడాకారులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. పోటీల లో పాల్గొన్న క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్‌రెడ్డి భోజనవసతి కల్పించారన్నారు. మండల స్థాయిలో విజేతగా నిలిచిన క్రీడాకారులు త్వరలో జరగబోయే నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని పీడీ బాలశేఖర్ క్రీడాకారులకు తెలిపారు. కార్యక్రమంలో మండల పీడీ, పిఇటిలు చంద్రకుమార్, ప్రమీల, పార్థసారథి, కనకదుర్గ, నీలకంఠ పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్

గ్రామ పచ్చదనం..పరిశుభ్రత లక్ష్యం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని పుల్లంపేట గ్రామపంచాయతీలో మంగళవారం స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను ప్రారంభించారు. పంచాయతీ మొత్తం ఎక్కడ చెత్త దిబ్బలు, మురికి కాలువలు, ప్లాస్టిక్, చెత్తాచెదారంతో కూడిన దిబ్బలను జెసిబి, డ్రోజర్ సహాయంతో పలు వీధులలో చెత్తాచెదారాన్ని తొలగింపజేసినట్లు తెలిపారు. పంచాయతీ మొత్తం వర్షాకాలం కావడంతో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యమే మహాభాగ్యం అనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నానని తెలిపారు. పంచాయతీలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. వీధి దీపాలకు మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడైనా వీధిదీపాలు లేకున్నా తన దృష్టికి తీసుక వస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వర్షాకాలం కాబట్టి విష సర్పాలు తిరిగే ప్రమాదముందని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎళ్లవేళలా ప్రజలు అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉత్పన్నమైనా వెంటనే తనను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి- బి.కొత్తకోట

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిషనర్ మనోహర్ పట్టణంలోని టమోటా మార్కెట్‌యార్డ్ పరిధిలో శుక్రవారం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాల్గవ సచివాలయ పరిధి లోని ప్రజలు మాట్లాడుతూ గతంలో వేసిన వీధి దీపాలు వెలగకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడే వారమన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి సహకారంతో వీధి దీపాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కారానికి కృషి చేసిన పలమనేరు నియోజకవర్గ పరిశీలకులు పాగొండఖలీల్, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

ఘనంగా వినాయకుడి నిమజ్జనం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణ పరిధి లోని డిబిఎన్ పల్లెలో గణేశ విగ్రహానికి ఐదు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక కమిటీ, ధర్మకర్తలు నారాయణ, బాలనరసయ్య, హరికృష్ణ, సుబ్బరాయుడు, నరసింహ ఆధ్వర్యంలో ప్రతి రోజూ విశేష అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మేళతాళాలు, భజనలు నడుమ కోలాహలంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు.

నిమజ్జనోత్సవంలో గణపయ్య

రూ.34 వేలు పలికిన గణేష్ లడ్డూ

గణపతికి సమర్పించిన లడ్డూను వేలంపాట ద్వారా కత్తి చంద్ర రూ.34 వేలకు దక్కించుకున్నారు. చంద్రను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించి మేళతాళాలతో లడ్డూను పాటదారుడి ఇంటికి సంప్రదాయబద్ధంగా అందించారు.

పంటను పరిశీలిస్తున్న చంద్రనాయక్

అంతర పంటలతో అధిక ఆదాయం

- జిల్లా సంయుక్త సంచాలకులు చంద్రనాయక్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలు వేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చునని జిల్లా సంయుక్త సంచాలకులు చంద్రనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఫత్తేపురం, అయ్యవారిపల్లిలో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు నిరంతరం ఆదాయం వచ్చేందుకు అంతర పంటలను సాగు చేయించాలన్నారు. పెరటి తోటలు వేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. రసాయనాలు లేకుండా ప్రకృతి వ్యవసాయం పూర్తి స్థాయిలో చేయాలని, ఆర్‌బికే అధికారులు పంటలను పరిశీలించి, పంట నమోదు ప్రక్రియను ఈ నెల 30వ తేదిలోపు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎడిఎ వాణిశ్రీ, ఎఒ హేమలత, విఎఎ గణేష్, రేణుక పాల్గొన్నారు.

అసెంబ్లీ ప్రతిష్టను దిగజార్చుతున్న టిడిపి, వైసిపి

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి-వేంపల్లె

అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష టిడిపి పార్టీలు అసెంబ్లీ గౌరవ ప్రతిష్టను దిగజార్చుతున్నాయాని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్యానికి పవిత్ర దేవాలయం వంటిందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తునే నిర్ధేశించిన నిర్ణయాత్మక వేదికన్నారు. గతంలో అసెంబ్లీ సమావేశాలను ప్రజలు ఎంతో శ్రద్ధతో, ఉత్సాహంతో చూసే వారన్నారు. శాసన సభ్యులు ఎంతో హుందాగా వ్యవహరించే వారని చెప్పారు. స్పీకర్లు ఎంతో ఓర్పుతో సమన్వయంతో వ్యవహరించే వారని చెప్పారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు యుద్ధ భూమిగా, రణ క్షేత్రంగా, సంత మార్కెట్‌లాగా తయారైనట్లు చెప్పారు. అసభ్య కరంగా మాట్లాడడం, బూతులు మాట్లాడడం, తొడలు కొట్టడం, మీసాలు మెలివేయడం, స్పీకర్ పోడియం వద్దకు పోవడం సర్వ సాధారణమైనట్లు చెప్పారు. దీని వలన శాసన సభ్యులు అంటే విలువ లేకుండా పోయిందని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యానికి చాల ప్రమాదకరమని పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి, టిడిపిలకు చెందిన ఒక్కరూ కూడ అసెంబ్లీలోకి అడుగు పెట్టకుండా చిత్తు చిత్తుగా ఓడించడమే సరైన మార్గమన్నారు.

కొత్త లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కడప

2023 సంవత్సరానికి దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలోని టపాసుల విక్రయ దారులు టపాసుల కొత్త లైసెన్సుకు ఫారం-ఎల్ ఈ-5 లైసెన్స్ కోసం ఫారం-ఏఈ-5 లో దరఖాస్తు చేసుకోవాలని, గత సంవత్సరాల ఫారం-ఎల్ ఈ -5 లైసెన్సులు పొందిన వారు తరువాత రెన్యువల్ కోసం ఫారం-ఆర్ ఇ-1తో పాటు రూ.500 (సిఎఫ్ఎంఎస్)లో చలానా చెల్లించి నవంబరు 3వ తేదీలోగా మీ పరిధిలోని రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో మీ యొక్క దరఖాస్తు అందజేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు తెలిపారు.